శనివారం
19-10-2024
# ముందడుగు
దినపత్రిక
సంపుటి: 1, సంచిక: 487 పేజీలు: 4 | ₹6
EPAPER.MUNDADUGU.COM
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..
Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com


### శిక్షలు వేసినా బాల్య వివాహాలు
## ఆగడం లేదు
### కమ్యూనిటీ ఆధారంగా మార్పులు రావాలి



ముందడుగు ఢిల్లీ:

బాల్య వివాహం జరిపిన కేసుల్లో వ్యక్తులను శిక్షించినా.. పెద్దగా ఏమీ మార్పు జరగడం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. బాల్య వివాహాల నిర్మూలన చట్టాల అమలు తీరుపై భారత ధర్మాసనం కీలక తీర్పును ఇచ్చింది. ఆ చట్టాల ద్వారా బాధితులను శిక్షించినా.. ప్రయోజనం జరగడం లేదని, అయితే కమ్యూనిటీ ఆధారంగా ఆ చట్టాలను అమలు చేయాలని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు విన్నది. బాల్య వివాహాల చట్టాల అమలు తీరును ప్రశ్నిస్తూ ఓ ఎన్జీవో వేసిన పిల్‌పై సుప్రీంలో విచారణ జరిగింది.

మిగతా 2లో



### గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు
## లైన్ క్లియర్
### పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

ముందడుగు తెలంగాణ:

తెలంగాణలో జరగనున్న గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు మార్గం సుగమం అయింది. ఈ నెల 21 నుంచి నిర్వహించనున్న గ్రూప్1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో షెడ్యూల్ ప్రకారమే ఈనెల 21 నుంచి గ్రూప్1 ప్రధాన పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్1 ప్రధాన పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు పూర్తి చేసింది.

మిగతా 2లో




మూసీ సుందరీకరణను వ్యతిరేకించట్లేదు

మిగతా 2లో



పోస్టాఫీసు వద్ద రూ.21 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

మిగతా 3లో



9 యూనివర్సిటీలకు కొత్త వీసీలు


మిగతా 3లో



క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించవచ్చు..

మిగతా 5లో

## లెబనాన్‌కు భారత్ మానవతా సహాయం
### 33 టన్నుల వైద్య సామాగ్రి అందజేత



ముందడుగు జాతీయం:

లెబనాన్ యుద్ధంతో అతలాకుతలంగా మారింది. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తోంది. భారత్ మానవతా సహాయంగా లెబనాన్‌కు 33 టన్నుల వైద్య సామగ్రిని పంపుతున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన తెలిపింది.

మిగతా 2లో

### స్కిల్ యూనివర్సిటీకి
## అదానీ భారీ విరాళం
### రేవంత్‌రెడ్డికి రూ.100 కోట్ల చెక్కు అందజేత

ముందడుగు తెలంగాణ:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం

మిగతా 2లో

ముందడుగు
శనివారం,
19-10-2024,
హైదరాబాద్

### శిక్షలు వేసినా బాల్య వివాహాలు

# ఆగడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

చట్టాలను అమలు చేయడం అంటే శిక్షించడమే కాదు అని కోర్టు పేర్కొన్నది. పీసీఎంఏ చట్టం అమలు విషయంలో వివిధ వర్గాల ప్రజల మధ్య సహకారం అవసరం అని కోర్టు తెలిపింది. చట్టాల అమలుతో లక్ష్యాలు సాధించేందుకు కొన్ని మార్గదర్శకాలను కోర్టు సూచించింది. తాము సూచించిన మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖకు ఆదేశాలు ఇచ్చారు.

### గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు

# లైన్ క్లియర్

(మొదటిపేజీ తరువాయి)

గ్రూప్1 ప్రధాన పరీక్షల నిర్వహణకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 46 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటికి 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో 8, రంగారెడ్డిలో 11, మేడ్చల్ జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ గది, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, టీజీపీఎస్సీ కార్యాలయ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షించనున్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరుకు ప్రత్యేక సిబ్బందిని నియమించామని, మధ్యాహ్నం 1.30 గంటల తరువాత కేంద్రంలోకి అనుమతించబోమని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం వరకు 90 శాతం మంది అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని, డౌన్‌లోడ్ చేసుకునేందుకు 20వ తేదీ వరకు అవకాశం ఉందని టీజీపీఎస్సీ వర్గాలు వెల్లడించాయి.



### సుప్రీంకోర్టును ఆశ్రయించిన

# గ్రూప్-1 అభ్యర్థులు

### సోమవారానికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**ముందడుగు ఢిల్లీ:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ గ్రూప్1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్ష వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తదుపరి విచారణను సుప్రీంకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్1 పరీక్షల నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

### తప్పులు చేస్తే వైసీపీకి పట్టిన గతే

## టీడీపీకి పడుతుంది: చంద్రబాబు

**అమరావతి :**

వైసీపీ హయాంలో జరిగిన తప్పులను తెలుగు తమ్ముళ్లు కూడా చేస్తే ఎన్నికల్లో వారికి పట్టిన గతే టీడీపీకి పడుతుందని, జాగ్రత్తగా ఉండాలని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.
ప్రతి ఒక్కరికీ క్రమ శిక్షణ ముఖ్యమని, ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదని వెల్లడించారు. మనం చేసే మంచి పనులే వచ్చే ఎన్నికలకు ఉపయోగపడుతాయిని పేర్కొన్నారు. ఎన్ని అరాచకాలు చేయకపోతే వైసీపీ 11 స్థానాలకు పడిపోయిందో గ్రహించాలన్నారు. టీడీపీ కూడా అదే తీరున వెళ్తే రాష్ట్రం మళ్లీ రావణకాష్టమే అవుతుందని అన్నారు. కూటమిలో ఎవరూ తప్పుచేసినా ఆ ప్రభావం సీఎంపై ఉంటుందని గుర్తించాలని సూచించారు. తప్పు చేస్తే ఎవరినీ వదిలి పెట్టబోమని, అలాగని కక్షసాధింపులకు వెళ్లకూడదని సూచించారు. కొత్తగా మద్యంలో వేలు పెడతామంటే కుదరదని అన్నారు. మద్యం, ఇసుక విధానాలపై మళ్లీ విడిగా అందరితో మాట్లాడతానని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పాలసీలు గేమ్ ఛేంజర్ కానున్నాయని అన్నారు.

### లెబనాన్‌కు భారత్ మానవతా సహాయం

#### 33 టన్నుల వైద్య సామాగ్రి అందజేత

(మొదటిపేజీ తరువాయి)

దీంతో భాగంగా ఈరోజు 11 టన్నుల వైద్య సామాగ్రి మొదటి సరుకు పంపబడింది. కార్డియోవాస్కులర్ డ్రగ్స్, ఎన్ఎస్ఏఐడీలు (నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్), యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్లు, యాంటీబయాటిక్స్, మత్తుమందులతో సహా వివిధ రకాల ఔషధ ఉత్పత్తులను ఈ సరుకులో చేర్చారు. లెబనాన్‌లో కొనసాగుతున్న ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయం అందించడానికి భారతదేశం ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వైద్య సహాయం యొక్క స్వభావాన్ని ధృవీకరించింది.

# మూసీ సుందరీకరణను వ్యతిరేకించట్లేదు

### ముందుగా డ్రైనేజీ సమస్య పరిష్కారం కావాలి
### పేదల ఇళ్లను మాత్రం కూల్చవద్దు
### కేంద్రమంత్రి, బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**ముందడుగు హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలోని మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని కేంద్రమంత్రి, బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని, తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టం చేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిసి సేవరేజ్ లైన్‌ను కిషన్ రెడ్డి ప్రారంభించారు.

'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం.. రూ.25వేలు ఇస్తాం.. ఖాళీ చేయమనడం న్యాయం కాదని హితవు పలికారు. స్థానిక ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చని సూచించారు.

### స్కిల్ యూనివర్సిటీకి అదానీ భారీ విరాళం

#### రేవంత్‌రెడ్డికి రూ.100 కోట్ల చెక్కు అందజేత

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ. 100 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, దాన కిశోర్, తదితరులు ఉన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా యువతకు అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

ముందడుగు
శనివారం, 19-10-2024, హైదరాబాద్

# పోస్టాఫీసు వద్ద రూ.21 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

## బెంగుళూరు పోలీసుల తనిఖీలో బట్టబయలు



**ముందడుగు బెంగుళూరు:**

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నగరంలో పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్శిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెల్జియం, యూకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు.

స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ క్రిస్టల్స్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

# నాలుగు పెళ్లిళ్లు చేసుకున్న ఆర్మీ జవాన్

## హైదరాబాద్ మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు




**ముందడుగు జాతీయం:**

ఓ ఆర్మీ జవాన్ నిత్య పెళ్లికొడుకులా మారి పలువురు మహిళలను పెళ్లి చేసుకున్నారు. ఆర్మీలో పనిచేస్తున్న మనీష్ కుమార్ గత పదేళ్లలో నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని హైదరాబాద్‌కు చెందిన అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. హరియాణాకు చెందిన మనీష్ కుమార్ 2015లో హైదరాబాద్‌లో తనకు పరిచయం అయ్యారని.. తర్వాత తాము వివాహం చేసుకున్నట్లు ఆమె తెలిపింది. మొదట్లో బాగానే ఉన్నా.. కొన్ని రోజుల తర్వాత అతడి ప్రవర్తనలో మార్పు వచ్చిందని, తనను తరచూ వేధింపులకు గురిచేసేవాడని బాధిత మహిళ తెలిపింది. 2018లో తాను గర్భం దాల్చినప్పుడు అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేశాడని, అతడి మాట వినపోవడంతో తనను విడిచి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

మనీష్ ఆచూకీ కోసం వెతకగా.. అప్పటికే అతడికి మూడు పెళ్లిళ్లు జరిగిన విషయం తనకు తెలిసిందని ఆమె పోలీసులకు వెల్లడించింది. ఆ తర్వాత తాను మారినట్లు చెప్పి కొంత కాలం పాటు తన దగ్గరే ఉన్నాడని.. తనకు కుమారుడు పుట్టిన అనంతరం మరోసారి అదృశ్యమయ్యాడని ఫిర్యాదులో పేర్కొంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్ మేరఠ్‌లోని ఓ కాలనీలో ఇద్దరు మహిళలతో అతడు దొరికినట్లు చెప్పింది. ఈ ఘటనపై మొదట కంకరఖేడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. అక్కడి పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని, అందుకే జిల్లా ఎస్ఎస్‌పీ కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు తెలిపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 9 యూనివర్సిటీలకు కొత్త వీసీలు



**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 9 యూనివర్సిటీలకు కొత్త వీసీలను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.


### కొత్తగా నియమితులైన వీసీలు వీరే..

పాలమూరు యూనివర్సిటీ జి.ఎన్.శ్రీనివాస్
కాకతీయ యూనివర్సిటీ ప్రతాప్‌రెడ్డి
ఓయూ ఎం. కుమార్
శాతవాహన వర్సిటీ: ఉమేశ్ కుమార్
తెలుగు వర్సిటీ నిత్యానందరావు
మహాత్మాగాంధీ వర్సిటీ అల్తాఫ్ హుస్సేన్
తెలంగాణ యూనివర్సిటీ యాదగిరిరావు
జయశంకర్ వర్సిటీ జానయ్య
శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ
తెలంగాణ హార్టికల్చర్ వర్సిటీ రాజిరెడ్డి

# కోల్‌కతా ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

## ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగి మృతి

**ముందడుగు కోల్‌కతా:**



కోల్‌కతాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ రోగి మృతి చెందారు. సుమారు 80 మంది పేషెంట్లను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. సెంట్రల్ కోల్‌కతాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. ఈఎస్ఐ ఆసుపత్రిలోని ఓ వార్డులో చెలరేగిన మంటలు.. క్రమంగా ఆసుపత్రిలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. అప్రమత్తమైన ఆసుపత్రి వర్గాలు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న 10 ఫైర్ ఇంజన్లు మంటలను అదుపులోకి తెచ్చాయి.

ఈ ప్రమాద సమయంలో ఐసీయూలోని ఓ రోగి మరణించగా.. సుమారు 80 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారి తెలిపారు. రోగి మరణానికి ఖచ్చితమైన కారణం తెలియరాలేదు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని పేర్కొన్నారు. ఇది చాలా భయంకరమైన ఘటన అని అభివర్ణించారు. దాదాపు 80 మంది రోగులు లోపల చిక్కుకుపోయారని.. 20 నిమిషాల్లోనే వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు

ముందడుగు
శనివారం, 19-10-2024, హైదరాబాద్

# ది మెంటల్ వెల్‌బీయింగ్ పారడాక్స్

## 'ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024

ముందడుగు హైదరాబాద్:

మానసిక ఆరోగ్య సంభాషణలకు సంబంధించిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సెన్ ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి మరియు ప్రవర్తనల ల్యాండ్‌స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తించడంలో ఇది ప్రగతిశీలతను ప్రతిబింబిస్తుంది.

అవగాహన పెరుగుతున్నప్పటికీ, చాలా మంది వ్యక్తులు ఇప్పటికీ తమ సమస్యను అధిగమించడంలో నిశ్శబ్దంగా పోరాడుతున్నారు. వారి మానసిక శ్రేయస్సు గురించి బహిరంగంగా చర్చించేందుకు లేదా వృత్తిపరమైన సహాయం కోరడానికి వెనుకాడుతున్నారు. సమాచారం మరియు అంగీకారాన్ని ఇచ్చే తరుణంలో, నిజమైన శ్రేయస్సుకు మార్గంగా చికిత్సను స్వీకరించేందుకు చాలా మంది ఇప్పటికీ ఎందుకు వెనుకాడుతున్నారు? ఈ సమీక్ష ఈ ప్రశ్నను మరింత లోతుగా పరిశోధించి, వైరుధ్యాన్ని వెల్లడించింది.

### ఈజిప్టులో పిరమిడ్‌ల పైన ప్రయాణించిన మొదటి భారతీయుడు

# క్రైస్ట్ ది రిడీమర్ రియో

ముందడుగు హైదరాబాద్:



సుకుమార్ దాస్ ఇటీవల ఈజిప్ట్‌లోని గంభీరమైన గిజా పిరమిడ్‌లపై భారత జెండాతో అలంకరించబడిన పారా మోటర్‌ను ఎగురవేయడం ద్వారా అంతర్జాతీయ వేదికపై భారతీయ ప్రతిభను ప్రదర్శించి ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. 2022లో బ్రెజిల్‌లోని ఐకానిక్ క్రైస్ట్ ది రిడీమర్ విగ్రహం వద్ద అతని చారిత్రాత్మక విమానాన్ని అనుసరించి, వైమానిక క్రీడల రంగంలో అగ్రగామిగా గుర్తింపు పొందాడు.

సుకుమార్ థాయ్‌లాండ్, లావోస్, ఈజిప్ట్, బ్రెజిల్, నేపాల్ మరియు భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణాలతో విస్తృతంగా ప్రయాణించారు. అతని లక్ష్యం స్పష్టంగా ఉంది: ఏరో స్పోర్ట్స్ పైలట్‌గా ఉండటం వల్ల కలిగే ఆనందాలు మరియు ప్రయోజనాలను హైలైట్ చేస్తూ పారామోటరింగ్ మరియు పారాగ్లైడింగ్‌ను ప్రోత్సహించడం. ప్రతి విమానంలో, అతను ఆకాశాన్ని అన్వేషించడానికి ఇతరులను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు. సుకుమార్ ప్రయాణంలో సవాళ్లు తప్పలేదు. "నేను వివిధ దేశాలలో ప్రయాణించేటప్పుడు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాను" అని అతను వెల్లడించాడు.

# నగర శివార్లలో హత్యలు.. ఛేదించలేక చేతులెత్తేస్తున్న పోలీసులు

ముందడుగు హైదరాబాద్:

నగర శివారు ప్రాంతాల్లో వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని హత్యలు జరుగుతున్నాయి. వీటిని ఛేదించడంలో రాచకొండ పోలీసులు చేతులెత్తేస్తున్నారు. దీంతో ఈ కేసులు మిస్టరీగా మారుతున్నాయి. దర్యాప్తు నైపుణ్యాలను పోలీసులు మర్చిపోయారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. టెక్నాలజీ సపోర్టుతో ఈజీగా కేసులను ఛేదిస్తున్న పోలీసులకు సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్ సిగ్నల్స్ దొరకలేదనే సాకుతో కొన్ని కేసులను పక్కన పెట్టేస్తున్నారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఔటర్ రింగురోడ్డు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఈ హత్యల మిస్టరీని ఛేదించడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారు. కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి తరువాత వృద్ధ దంపతులను గుర్తుతెలియని వ్యక్తులు హతమార్చారు. అయితే ఈ హత్యల వెనుక కారణాలేమిటీ? హంతకులెవరూ..? అనే విషయంలో పోలీసులు రెండు రోజులువుతున్నా చిన్న ఆధారాన్నీ సేకరించలేకపోయారు. వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని తరచూ హత్యలు జరుగుతున్నా, అందుకు గల కారణాలను మాత్రం పోలీసులు గుర్తించలేకపోతున్నారు.

## గతంలో పటిష్టంగా పెట్రోలింగ్ వ్యవస్థ

ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోనూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెట్రోలింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలీస్ యంత్రాంగం నిద్రావస్థలోకి వెళ్లిపోయింది. దీంతో క్షేత్ర స్థాయిలో పోలీసులు పని పక్కన పడేసి, సివిల్ వివాదాల పరిష్కారంపైనే ఎక్కువ ఫోకస్ పెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. రాజకీయ నాయకులు చెప్పిన విధంగా పనిచేస్తూ అసలు కేసులపై దృష్టి సారించలేకపోతున్నారనే అపవాదును మూటగట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే మిస్టరీ కేసుల సంఖ్య పెరుగుతున్నదనే ఆరోపణలు వస్తున్నాయి.


## పురోగతి లేని కేసులు

కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు వృద్ధ దంపతులను హత మార్చారు. శివారులో ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో సైకో పనిగాను పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా చిక్కక పోవడంతో దర్యాప్తు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఈ ఏడాది జనవరిలో ఓ వ్యక్తిని హత్య చేసి, చేతులు, కాళ్లు కట్టేసి..గోనె సంచిలో మృతదేహాన్ని చుట్టి ఔటర్ రింగు రోడ్డు పై మూటను హంతకులు పడేసి వెళ్లారు. దీనిపై ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. కానీ మృతుడు ఎవరో? ఎలా హత్యకు గురయ్యాడో?



హంతకులు ఎవరూ.. అనే విషయాలు నేటికీ తేలలేదు. ఈ కేసు దర్యాప్తు ఆటకెక్కింది. జనవరిలోనే ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగళ్‌పల్లి గ్రామ సమీపంలో వ్యవసాయ భూమిలో కుళ్లిన స్థితిలో ఓ మహిళ మృతదేహం బయటపడింది. ఈ కేసులోనూ ఎలాంటి పురోగతి లేదు. గతేడాది కందుకూరు ఠాణా పరిధిలో ఫామ్ హౌస్‌లోనూ ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ కేసులోనూ నిందితులెవరో పోలీసులు తెలుసుకోలేకపోయారు.

ముందడుగు
శనివారం, 19-10-2024, హైదరాబాద్



# క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించవచ్చు..

## ప్రారంభ దశలో గుర్తించడానికి కొన్ని పద్ధతులు

## వ్యాధికి చికిత్స చేసే విధానం పెరుగుతాయి

## ఈ టెస్టులు చేసుకుంటే లక్షణాలు తెలుస్తాయి

ముందడుగు ఆరోగ్యం:

మనిషి క్యాన్సర్ పేరు వింటేనే భయపడిపోతారు.. క్యాన్సర్ అనే మహమ్మారి చాపకింద నీరులా వ్యాపిస్తూ మనిషి ప్రాణాలను తీస్తోంది. ప్రపంచంలో ఎక్కువ మందిని ప్రభావితం చేసేది కూడా క్యాన్సరే. ప్రతి సంవత్సరం క్యాన్సర్ బారిన పడి ఎంతోమంది చనిపోతున్నారు. శరీర కణాలు (అబ్‌నార్మల్ సెల్స్) నియంత్రణ లేకుండా పెరిగి గడ్డలా ఏర్పడటాన్ని క్యాన్సర్ అంటారు. శరీరంలో ఏ అవయవానికైనా క్యాన్సర్ సోకవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం, భారతదేశంలోనే 2022లో 14 లక్షల మందికి పైగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. 9 లక్షల మందికి పైగా ప్రజలు ఈ వ్యాధితో ప్రాణాలు కోల్పోయారు. మెడికల్ సైన్స్ ఎంతో డెవలప్ అయినప్పటికీ, క్యాన్సర్‌తో పోరాడటం ఒక పెద్ద సవాలుగా మిగిలిపోయింది. అయితే వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే, ప్రాణాలకు ప్రమాదం లేకుండా నయం చేయవచ్చు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించే పద్ధతుల గురించి గురుగ్రామ్‌లోని మణిపాల్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీ హెడ్ డాక్టర్ మోహిత్ సక్సేనా వివరించారు.

క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం అంటే, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం. ఏవైనా లక్షణాలు కనిపించకముందే లేదా లక్షణాలు కనిపించడం ప్రారంభించిన వెంటనే వ్యాధి బారిన పడినట్లు తెలుసుకోవడం. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం వల్ల వ్యాధికి చికిత్స చేసే విధానం, కోలుకునే అవకాశాలు భారీగా పెరుగుతాయి. వివిధ రకాల క్యాన్సర్లను ప్రారంభ దశలో గుర్తించడానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. అవేంటో చూద్దాం.

### ఊపిరితిత్తుల క్యాన్సర్

లో-డోస్ CT (కంప్యూటెడ్ టోమోగ్రఫీ) స్కాన్‌లు ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను గుర్తించడానికి ఉపయోగిస్తారు. స్మోకింగ్ ఎక్కువగా చేసే వ్యక్తుల్లో ఈ పద్ధతో క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించవచ్చు.

### ప్రోస్టేట్ క్యాన్సర్

ప్రోస్టేట్- స్పెసిఫిక్ యాంటిజెన్ (PSA) రక్త పరీక్షలు, డిజిటల్ మల పరీక్షలు ప్రోస్టేట్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే సాధారణ పద్ధతులు.

### స్కిన్ క్యాన్సర్

రెగ్యులర్ స్కిన్ చెకప్స్‌తో మెలనోమా, ఇతర రకాల చర్మ క్యాన్సర్‌లను ప్రారంభ దశల్లో గుర్తించవచ్చు, తద్వారా చికిత్స చేయవచ్చు.

### అండాశయ క్యాన్సర్

అండాశయ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం చాలా కష్టం. అయితే ట్రాన్స్‌వాజినల్ అల్ట్రాసౌండ్‌లు, CA125 బ్లడ్ టెస్ట్‌లు అధిక ప్రమాదం ఉన్న మహిళల్లో వ్యాధిని గుర్తించడానికి మార్గాలు.

### కొలొరెక్టల్ క్యాన్సర్

కొలనోస్కోపీలు, మల పరీక్షలను ఉపయోగించి కొలొరెక్టల్ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్ చేస్తారు. ఈ పద్ధతులతో పెద్దపేగు, పురీషనాళంలో క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం సాధ్యం అవుతుంది.

### రొమ్ము క్యాన్సర్

రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడానికి మామోగ్రామ్ చేస్తారు. రొమ్ములో క్యాన్సర్ ప్రారంభ సంకేతాలను కనుగొనడానికి ఈ ఇమేజింగ్ టెస్ట్ ఒక కీలకమైన పద్ధతి.

### సర్వైకల్ క్యాన్సర్

గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించడానికి పాప్ స్మెర్స్‌ను ఉపయోగిస్తారు.

### సర్వైవల్ రేటుపై ప్రభావం

క్యాన్సర్‌ను ముందుగా గుర్తించినప్పుడు, అది దాని ప్రాథమిక దశలో ఉండే అవకాశం ఉంది. శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించదు. చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఎర్లీ స్టేజ్‌లో ఉన్న రొమ్ము క్యాన్సర్‌ను శస్త్రచికిత్స, రేడియేషన్‌తో మాత్రమే చికిత్స చేయవచ్చు. కీమోథెరపీ అవసరం లేదు. ఇది మరింత తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తుంది. ముందస్తుగా గుర్తించడం వల్ల చికిత్స తక్కువ హానికరం మాత్రమే కాకుండా మరింత ప్రభావవంతంగా ఉంటుంది.